www.netifocusnews.com
నేటి ఫోకస్ న్యూస్
అను నిత్యం...ప్రజా పక్షం...
తెలుగు డిజిటల్ దినపత్రిక
తెలంగాణ జిల్లాలు
మంగళవారం 06, ఆగస్ట్ 2024 పేజీలు: 04



## స్వచ్ఛదనం-పచ్చదనంలో

# ప్రతీఒక్కరూ భాగస్వామ్యం కావాలి




- ప్రకృతిపై ప్రజల్లో మార్పు రావాలి
- చెట్లే ప్రగతికి మెట్లు
- దోమల నివారణపై ప్రత్యేక చర్యలు చేపట్టాలి
- అచ్చంపేట శాసనసభ్యులు డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ

అచ్చంపేట, (నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి).
-ఆర్.భరత్ ఆగస్టు 5:

గ్రామాలు, పట్టణ ప్రాంతాల్లో పారిశుద్ధ్యం మెరుగుపర్చాలన్న లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం నేటి నుంచి స్వచ్ఛదనం, పచ్చదనం కార్యక్రమాన్ని విజయవంతం చేయండి. పిలుపునివ్వడంతో అచ్చంపేట మున్సిపాలిటీ చైర్మన్ శ్రీనివాసులు, మున్సిపల్ కమిషనర్ శ్యాంసుందర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్వచ్ఛదనం పచ్చదనం అవగాహన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వచ్చిన అచ్చంపేట శాసన సభ్యులు డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ ఈ సందర్భంగా మాట్లాడుతూ.. స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమంపై నేడు ప్రజలకు అవగాహన కల్పించాలని అధికారులకు కోరారు. గ్రామాలు, పట్టణ ప్రాంతాల్లో పారిశుద్ధ్యం మెరుగుపర్చాలన్న లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం నేటి నుంచి స్వచ్ఛదనం, పచ్చదానం కార్యక్రమంఓ ఈ నెల 6న తాగునీటిని అందించే ట్యాంకుల శుభ్రత, క్లోరినేషన్, ఇంకుడు గుంతల ఏర్పాటు, చెరువులను సంరక్షణ, కలుషితం కాకుండా చూడటం, 7న మిగతా 2లో..

# నూతన సబ్ రిజిస్ట్రార్‌గా బాధ్యతలు చేపట్టిన చంద్రశేఖర రెడ్డి

వివరాలు 03లో..



## కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ప్రతీ హామీని

# అమలు చేస్తాం..

## ప్రణాళికా సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డి

వనపర్తి ప్రతినిధి, నేటి ఫోకస్ న్యూస్:

రాష్ట్ర ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ప్రతి ఒక్క హామీని అమలు చేసి తీరుతామని రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు జిల్లెల చిన్నారెడ్డి అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని తన నివాసంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ పరిపాలన సాగిస్తున్న దమ్మున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని కొనియాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన మొదటి ఏడాదిలోనే రెండు లక్షల రుణమాఫీ చేస్తున్నామని ఇప్పటికే లక్షన్నర మాఫీ చేశామని ఆగస్టు 15 లోపు మిగిలిన 50 వేలు కూడా అమలు చేసి తీరుతామన్నారు. అదేవిధంగా పేద ప్రజల కోసం కొత్త రేషన్ కార్డులు మిగతా 2లో..







# స్వచ్ఛతనం-పచ్చదనంలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలి





(మొదటిపేజీ తరువాయి..)

గ్రామాలు, పట్టణాల్లోని ముంపు ప్రాంతాల్లో మురుగా నీరు నిలువకుండా చర్యలు తీసుకోవడం, మురుగునీటి గుంతలను పూడ్చటం, 8న సీజనల్ వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పించడం, వీధి కుక్కలను యానిమల్ బర్త్ కంట్రోల్‌కు తరలించడం, ఇళ్లలో నీరు నిల్వ ఉన్న చోట ఆయిల్ బాల్స్ వేయడం, 9న శిథిలావస్థకు చేరిన భవనాలను గుర్తించి వాటిని తొలగించే చర్యల చూపట్టడం, రోడ్లకు ఇరువైపులా ఎండిపోయిన చెట్లను తీసేయడం వంటి కార్యక్రమాలు చేపట్టనున్నారు. అలాగే ప్రతి మంగళ, శుక్రవారాన్ని డ్రై డేగా పాటించడంపై ప్రజల్లో అవగాహన కల్పించనున్నారు. రోజువారీగా చేపట్టే ప్రత్యేక కార్యక్రమాల్లో ప్రభుత్వ విభాగాలతోపాటు స్థానిక నాయకులు, యువకులు, స్వయం సహాయక సంఘాల మహిళలు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, వార్డు కమిటీ సభ్యులు పాల్గొని ప్రజల్లో ప్రకృతిపై మరియు పచ్చదనం పచ్చదనం ద్వారా కలిగే లాభాలను మరియు చెట్లు పెంచడంతోపాటు పరిసర ప్రాంతాల్లో ఉన్న మరుగు నీరు తొలగించడం వల్ల కలిగే ప్రయోజనాల గురించి విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని తెలియజేయడం జరిగినది. అదేవిధంగా మున్సిపాలిటీ మున్సిపాలిటీ కార్యకర్తలు మరియు సిబ్బందితో అచ్చంపేట పట్టణంలో ప్రధాన రహదారి ఎమ్మడి స్వచ్ఛ దానం పచ్చదనం కార్యక్రమం పై భారీ ఎత్తున ర్యాలీ నిర్వహించడం జరిగినది ఈ కార్యక్రమంలో అచ్చంపేట ఆర్డీవో మాధవి వార్డ్ కౌన్సిలర్లు, తదితరులు పాల్గొన్నారు.



# చెట్లు మానవ మనుగడకు తోడ్పాటు

- స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమంలో మొక్కలు నాటిన ఎమ్మెల్యే శ్రీ గణేష్



ఫోకస్ న్యూస్, సికింద్రాబాద్ కంటోన్మెంట్-ఆగస్ట్ 05:

కాలుష్య నివారణకు పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు మొక్కలను నాటి వాటిని సంరక్షించాలని, కంటోన్మెంట్ నియోజకవర్గం ఎమ్మెల్యే శ్రీగణేష్ తెలిపారు.. సోమవారం 150 డివిజన్‌లోని టీచర్స్ కాలనీ పార్కులో నిర్వహించిన స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిధిగా హాజరై, 150వ డివిజన్ కార్పొరేటర్ కొంత దీపికతో కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీగణేష్ మాట్లాడుతూ... మొక్కలు నాటడంతో పాటు అవి భారీ వృక్షాలుగా ఎదిగే వరకు వాటి సంరక్షణకు ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలన్నారు.. దోమల నివారణ,చెరువుల సంరక్షణ,నాళాల క్లీనింగ్, వనమహోత్సవం వంటి కార్యక్రమాలను విజయవంతం చేసేందుకు జిహెచ్ఎంసి తలపెట్టిన స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమాలను విజయవంతం చేసేందుకు ప్రతి ఒక్కరి భాగస్వామ్యం కావాలన్నారు. కార్యక్రమంలో జిహెచ్ఎంసి అధికారులు మరియు కాంగ్రెస్ నాయకులు బద్రీనాథ్ యాదవ్, నందికంటి రవి, సంతోష్ యాదవ్, సదానంద గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# ఖజానాలోకి ఆదాయం

- పక్కదారి పడుతున్న ఆదాయం.. నేటి నుంచి మున్సిపాలిటీకి
- చికెన్ వ్యర్థాల కోసం బహిరంగ వేలం
- రూ.29.30 లక్షలు పలికిన వ్యర్థాల బహిరంగ వేలం

వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:

ప్రతి సంవత్సరం పక్కదారి పడుతూ ప్రజా ప్రతినిధులు అధికారుల జేబులు నింపుతున్న చికెన్, చేపల వ్యర్థాల ఆదాయం ఎట్టకేలకు మున్సిపల్ ఖజానాలోకి చేరబోతుంది. వ్యర్థాల తరలింపుపై ఇప్పటివరకు ఎలాంటి టెండర్ నిర్వహించని అధికారులు పత్రికల్లో వచ్చిన వరుస కథనాలతో స్పందించారు. వ్యర్థాల తరలింపు కోసం బహిరంగ వేలం నిర్వహిస్తున్నామని ప్రకటించి దరఖాస్తులు స్వీకరించారు. దీంతో వేలంపాటలో పాల్గొనేందుకు తొమ్మిది మంది ఆసక్తి కనబరిచి ప్రభుత్వ నిబంధనల ప్రకారం డీడీలు కట్టారు. ఎట్టకేలకు సోమవారం మున్సిపల్ పాలకవర్గం, కమిషనర్ ఆధ్వర్యంలో బహిరంగ వేలం పాట నిర్వహించారు. వేలంపాటలో ఆంజనేయులు, కృష్ణ సాగర్ అనే వ్యక్తుల మధ్య పోటాపోటీగా వేలంపాట కొనసాగింది. చివరగా ఆంజనేయులు అనే బిడ్డర్ చికెన్, చేపల వ్యర్థాల తరలింపు కోసం 29లక్షల 30వేలకు బహిరంగ వేలం టెండర్ దక్కించుకున్నాడు. దీంతో మున్సిపల్ అధికారులు, కౌన్సిల్ సభ్యులు టెండర్ పొందిన వ్యక్తిని శాలువా, పూలమాలలతో ఘనంగా సన్మానించారు.



# కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ప్రతి హామీని అమలు చేస్తాం

(మొదటిపేజీ తరువాయి..)

కూడా త్వరలో జారీ చేయడం జరుగుతుందని ఆరోగ్యశ్రీ కార్డులు కూడా ఇస్తామన్నారు. నిరుద్యోగ సమస్యను అధిగమించేందుకు ఆగస్టు 15 రాష్ట్రవ్యాప్తంగా స్కిల్ డెవలప్మెంట్ కేంద్రాలను ఏర్పాటు చేయబోతున్నామని మొదటి విడతలోనే వనపర్తి లో కూడా స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ను రామానంద తీర్థ ఇనిస్ట్యూట్ ద్వారా ప్రారంభించబోతున్నామని తెలిపారు. ఐటిఐ కళాశాల పక్కనే అడ్వాన్స్ ట్రైనింగ్ సెంటర్ ను ఐదు కోట్లతో రూపాంతరం చేయబోతున్నామని అన్నారు. ఇండ్లు లేని పేద ప్రజల కోసం ఇందిరమ్మ పథకం ద్వారా నియోజకవర్గంలో 3500 ఇండ్లు మంజూరు కాబోతున్నాయని సంతోషం వ్యక్తం చేశారు. దాంతోపాటు నిరుపేదల ఆకలి తీర్చడానికై త్వరలో జిల్లా కేంద్రంలో ఐదు రూపాయల భోజన కేంద్రం నెలకొల్పేందుకు కలెక్టర్ మున్సిపల్ కమిషనర్లతో సంప్రదింపులు జరిపి ఏర్పాటు కోసం కృషి చేస్తున్నామని తెలిపారు. అనంతరం 36 మంది లబ్ధిదారులకు మంజూరైన ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను పంపిణీ చేశారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కదిరి రాములు, కోట్ల రవి, నందిమల్ల యాదయ్య, కమ్మర్ మియా, కిరణ్ కుమార్, ఎండి బాబా, రమేష్, దివాకర్, రాగి వేణు, రోహిత్, చిన్న రాములు, కోళ్ల వెంకటేష్, చీర్ల జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.

# నిజాంపూర్‌లో ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం





**ఫోకస్ న్యూస్( స్టేట్ కోఆర్డినేటర్) ఆగస్ట్ : 5**

సంగారెడ్డి జిల్లా సదాశివపేట పట్టణము నిజాంపూర్ గ్రామంలో2008 -2009 జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల, నిజాంపూర్ గ్రామంలో చదువుకున్న 10 వ తరగతి విద్యార్థిని విద్యార్థులు నిర్వహించిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనంలో ప్రిన్సిపాల్ యం. ఈశ్వరయ్య ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. మొదటగా విద్యార్థులు తమకు మంచి బుద్దులు నేర్పినటువంటి ఉపాధ్యాయ బృందాన్ని పూల వర్షం కురిపిస్తూ వేదిక మీదకు ఆహ్వానించారు. తదుపరి ఉపాధ్యాయులందరూ కలిసి పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు. శ్రీహరి నాగరాణి దంపతుల కుమార్తె రిశ్వితా శ్రీ, నాగలక్ష్మి కుమార్తె నందిని అను చిన్నారులు తమ యొక్క కూచిపూడి మరియు భరతనాట్యంతో అందరిని అలరించడం జరిగింది. తదుపరి విద్యార్థిని, విద్యార్థులు తమ తమ సమాచార వివరాలను ప్రతి ఒక్కరూ వివరించడం జరిగింది. తరువాత ఉపాధ్యాయులు తరగతి గదిలో జరిగిన సంఘటనలను, తీపి జ్ఞాపకాలను మరియు తమ యొక్క అనుభవాలను విద్యార్థులతో పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఈశ్వరప్ప గారు, రవికుమార్ గణితశాస్త్రం, నాగభూషణం బయాలజీ, మాయాఫద్దీన్ గణిత శాస్త్రం, మహేందర్ భౌతికశాస్త్రం, సువర్ణ ఆంగ్ల శాస్త్రం, రామా గౌడ్ పీడి, సోమశంకర్ కంప్యూటర్ బోధకులు మొదలగు ఉపాధ్యాయులను శాలువాతో పూలమాలలతో ఘనంగా సత్కరించి వారందరికి చిరు జ్ఞాపికను అందజేశారు. తదనంతరం చక్కటి విందును ఏర్పాటు చేశారు. తదుపరి విద్యార్థిని విద్యార్థుల ఆటపాటలు సాంస్కృతిక కార్యక్రమాలు అంగరంగ వైభవంగా నిర్వహించుకోవడం జరిగింది. ఇంత చక్కటి కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినందుకు గాను ఉపాధ్యాయులందరూ విద్యార్థిని విద్యార్థులందరికీ శుభాభివందనాలు తెలియడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాలుపంచుకున్న విద్యార్థిని విద్యార్థులు మరియు ఉపాధ్యాయులు చాలా ఆనందాన్ని వ్యక్తపరిచారు. ఇట్టి కార్యక్రమంలో శ్రీహరి, సిద్ధి రాములు, జగన్, మహేష్, మల్లేశం, భాను ప్రకాష్, మనీషా, నాగరాణి, లక్ష్మి, విశాల, పద్మ, రాజు, హనుమంతు, సురేష్ గౌడ్ మొదలగు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



## కేరళ వయనాడు వరద బాధితులకు CPM విరాళాల సేకరణ

**ఫోకస్ న్యూస్( స్టేట్ కోఆర్డినేటర్) ఆగస్టు :5**

కేరళ రాష్ట్రంలో వాయనాడు ప్రాంతంలో ప్రకృతి వైపరీత్యాల వల్ల వరదల వల్ల చనిపోయిన కుటుంబాలకు కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక ప్యాకేజీని ఇవ్వాలని క్షతగాత్రులు అయిన కుటుంబాలను ఆదుకోవాలని %ఎిజూఎ% సదాశివపేట ఏరియా కార్యదర్శి వి ప్రవీణ్ కుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈరోజు సదాశివపేట సిపిఎం ఆధ్వర్యంలో వరద బాధితులకు విరాళాలు సేకరణ చేయడం జరిగింది ఈ సందర్భంగా వి ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ ప్రకృతి వైపరీత్యాల వల్ల విపరీతమైన భారీ వర్షాల వల్ల చనిపోయిన కుటుంబాలకు ఆదుకోవడానికి విరాళాలు సేకరించడం జరుగుతుంది అన్నారు ఈ వరదల్లో సుమారు 280 మంది చనిపోయారని అనేక మందికి గాయాలయ్యాయని అన్నారు గ్రామాలు గ్రామాలు మొత్తం నీటిమట్టం అయిన పరిస్థితి ఉంది అన్నారు ఇలాంటి పరిస్థితుల్లో మానవతా దృక్పథంతో కేంద్ర ప్రభుత్వం కూడా ప్రత్యేక ప్యాకేజీ ప్రకటించాలని వారి కుటుంబాలను ఆదుకోవాలని అయినా డిమాండ్ చేశారు. ఇలాంటి ప్రశ్నలు పరిస్థితులలో కేరళ రాష్ట్ర వరద బాధితులకు ప్రతి ఒక్కరు అండగా ఉండవలసిన అవసరం ఉందన్నారు మానవతా దృక్పథంతో అందరూ విరాళాలు ఇవ్వాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం సదాశివపేట ఏరియా కమిటీ సభ్యులు రమేష్ గౌడ్, ఏ సబ్ సిపిఎం నాయకులు టీ మల్లేశం నర్సింలు కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు

## నూతన సబ్ రిజిస్ట్రార్ గా బాధ్యతలు చేపట్టిన చంద్రశేఖర రెడ్డి

**వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:**



వనపర్తి నూతన సబ్ రిజిస్ట్రార్ గా చంద్రశేఖర రెడ్డి సోమవారం పదవి బాధ్యతలు చేపట్టారు. ఈ మేరకు గద్వాల నుంచి బదిలీపై వచ్చిన ఆయనకు దస్తావేజు లేఖర్ల సంక్షేమ సంఘం అధ్యక్షులు షేక్ జహంగీర్ ఆధ్వర్యంలో ఘన సన్మానం చేశారు. అనంతరం వనపర్తి సబ్ రిజిస్టార్ కార్యాలయంలో గత కొన్నాళ్లుగా అపరిష్కృతంగా ఉన్న ఫ్రాంక్లిన్ సర్వీసులు లేక ప్రజలు పడుతున్న కష్టాలను ఆయనకు వివరించారు. ఈ సందర్భంగా ఆయన వెంటనే స్పందిస్తూ ఫ్రాంక్లిన్ సర్వీస్ లు ప్రారంభిస్తామని హామీ ఇచ్చారు. కార్యాలయానికి వచ్చే వారికి మంచినీటి వసతి తో పాటు కుర్చీలు టేబుళ్లు మూత్రశాలలు ఏర్పాటు చేయాలని కోరారు. కార్యక్రమంలో సంఘం సభ్యులు బండారు కుమారస్వామి, చిలుక రవి, ఆదిల్, సంద రమేష్, ఉందేకోటి శ్రీకాంత్, పి ఎల్ శివ, జయరాం, శ్రీనివాసమూర్తి, పూజారి వెంకటస్వామి, ఆంజనేయులు గౌడ్, కృష్ణ గౌడ్, మహేందర్ గౌడ్, సందీప్, నవీన్, రంగం శేఖర్, సందీప్, నవీన్, మనీ వర్ధన్, మన్యంకొండ, దేశీ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఫుడ్ పాయిజన్ అయిన విద్యార్థినిలకు మెరుగైన వైద్యం అందించాలి

**ఫుడ్ పాయిజన్ తో ఇబ్బందులు పడుతున్న విద్యార్థులను పరామర్శించిన మంత్రి జూపల్లి**

**ఇలాంటి సంఘటనలు మళ్లీ జరగకుండా కలెక్టర్, మంత్రి జూపల్లి చర్యలు తీసుకోవాలి...**

**మంత్రి జూపల్లికి ధన్యవాదాలు తెలిపిన మీసాల రామన్న మాదిగ..**

**ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా ప్రతినిధి (నేటి ఫోకస్ న్యూస్) చారకొండ వెంకటేష్ ఆగస్టు 5:**



నాగర్ కర్నూల్ జిల్లా కొల్లాపూర్ నియోజకవర్గం లోని పెంట్లవెల్లి మండల కేంద్రంలో ఉన్న కస్తూర్బా బాలికల హాస్టల్ లో ఫుడ్ పాయిజన్ అయిన విద్యార్థులకు మెరుగైన వైద్యం అందించాలని, తెలంగాణ దండోరా వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షుడు మీసాల రామన్న అధికారులను డిమాండ్ చేశారు. విషయాన్ని తెలుసుకున్న మీసాల రామన్న, తెలంగాణ దండోరా నాయకులతో కలిసి సోమవారం బాలికల హాస్టల్ కు వెళ్లి హాస్టల్ ను సందర్శించారు. ఈ సందర్భంగా మీసాల రామన్న మాట్లాడుతూ... సంఘటన తెలుసుకున్న మంత్రి జూపల్లి కృష్ణారావు తక్షణమే స్పందించి, విద్యార్థుల పట్ల సందర్శించినందుకు ధన్యవాదాలు తెలిపారు. ఫుడ్ పాయిజన్ అవ్వడానికి కారణం ఎలా జరిగిందని అడిగి తెలుసుకున్నారు. అన్నంలోని పురుగులు వస్తున్నాయని, వర్కర్లకు చెప్పిన కూడా పట్టించుకోకుండా.. తింటే తినండి లేకుంటే లేదు అన్న దోరణి లో హాస్టల్లో కూడు ఇట్లానే ఉంటాది... తింటే తినండి లేకుంటే లేదాని, విద్యార్థులను వర్కర్లు ఇష్టం వచ్చినట్టు మాట్లాడుతున్నారని విద్యార్థులు ముక్తకంఠంతో ఆరోపింస్తు తెలిపారు. ప్రతి తరగతి గదిలోకి వెళ్లి విద్యార్థిలను అడిగితే, ఎస్.ఓ మేడం టైంకు రారు అని, బాత్రూములు టాయిలెట్లు సరిగా లేవని చెప్పారని, అదేవిధంగ టీచర్స్ తో కూడా మాట్లాడడం జరిగిందాని, అక్కడికి కలెక్టర్ వచ్చి ఇక్కడ ఉన్న సమస్యలు వెంటనే పరిష్కరిస్తారని, విద్యార్థిని తల్లిదండ్రులకు హామీ ఇవ్వడం జరిగిందాన్నారు, ఎస్.ఓ మేడం తో పాటు మరీకొందరిని సస్పెండ్ చేయడం జరిగిందని తెలిపారు. అక్కనుండి కొల్లాపూర్ లోని ప్రభుత్వ హాస్పిటల్ కు వెళ్లి సూపర్డెంట్ డాక్టర్ శ్రీనివాస్ తో మీసాల రామన్న మాట్లాడుతూ.... బాలికలకు మెరుగైన వైద్యం అందించాలని, వారి పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ దండోరా రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కల్మూరు రాములు మాదిగ, రాష్ట్ర ఉపాధ్యక్షుడు మంతటి గోపి మాదిగ, నాగపూర్ ఎల్లస్వామి, కృష్ణయ్య, రవి, గోపాల్, తదితరులు పాల్గొన్నారు.



## పర్యావరణాన్ని కాపాడుదాం మొక్కలను రక్షిద్దాం

**ఓల్డ్ బోయిన్ పల్లి డివిజన్ లో అధికారులతో కలిసి మొక్కలు నాటిన కార్పొరేటర్ ముద్దం**

**ఫోకస్ న్యూస్, ఓల్డ్ బోయిన్ పల్లి, కంటోన్మెంట్ ఆగస్ట్ 05:**

పర్యావరణ పరిరక్షణకు చెట్లు ఎంతో దోహద పడతాయని, ఓల్డ్ బోయిన్ పల్లి డివిజన్ కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ అన్నారు. సోమవారం నాడు ఓల్డ్ బోయిన్ పల్లి డివిజన్ లోని స్వచ్ఛతను పచ్చదనం కార్యక్రమంలో భాగంగా ఎంఎంఆర్ గార్డెన్ రోడ్డులో జిహెచ్ఎంసి అధికారులతో కలిసి రోడ్డుకు ఇరువైపుల మొక్కలను నాటారు. ఈ సందర్భంగా ముత్యం నరసింహ యాదవ్ మాట్లాడుతూ... ప్రతి ఒక్కరూ మన ఇంటి ఆవరణ లో మొక్కలు నాటి వాటిని రక్షించవలసిన బాధ్యత ప్రతి ఒక్కరు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో జిహెచ్ఎంసి అధికారులు ఎస్ఆర్పి చైతన్య, నవీన్, జవాన్ బుజ్జి, ఎస్.ఎఫ్.ఏ లు, కాలనీవాసులు రాం బాబు, రాజ్ కు, మీనాక్షి, అరుణాకర్, రామకృష్ణ, మల్లేష్ యాదవ్, చందు యాదవ్, బుర్రి యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల్లో ఇచ్చిన హామీని కాంగ్రెస్ ప్రభుత్వం నిలబెట్టుకోవాలి

## BKNU అధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా

**ఫోకస్ న్యూస్( స్టేట్ కోఆర్డినేటర్) ఆగస్ట్ : 5**




సంగారెడ్డి. 8 మాసాల క్రితం కాంగ్రెస్ పార్టీ కూడా అధికారంలోకి వస్తే పేదలు వేసుకున్న గుడిసెలకు మరియు ఇల్లు లేని పేదలకు ఇళ్ల స్థలాలు పోసిషన్ లో ఉన్న వారికి పట్టాలు ఇస్తామని హామీ ఇచ్చారు ప్రభుత్వం ఏర్పాటు 8 నెలలు కావస్తుంది రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇప్పటికైనా ఎన్నికల్లో ఇచ్చిన హామీని ఒక్కొక్కటిగా అమలు చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో సంగారెడ్డి కలెక్టర్ కార్యాలయం ముందు ధర్మాన్ని నిర్వహించడం జరిగింది ధర్నా అనంతరం జెసి గారికి వినతి పత్రం సమర్పించడం జరిగింది ఈ సందర్భంగా %దీఖవీఖ% జిల్లా కార్యదర్శిలు %వీ% తాజుద్దన్ పి వినోద. షఫీలు లమాట్లాడుతూ కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ఇల్లు లేని పేదలకు ఇల్లు ఇస్తాము సలముండి నిర్మించుకొలెని స్థితిలోఉన్న పేదలకు ఆరు లక్షల రుణం ఇస్తామని హామీ ఇచ్చారు. ఇచ్చిన హామీలను అమలు చేయాలని మరియుసదాశివపేట పట్టణంలో సర్వే నంబర్ 260 లో గత ఆరేళ్ల క్రితం పేదలంతా పులరి పాకలు వేసుకొని అక్కడ నివసిస్తున్నారు అలాంటి నిరుపేదలకు పొజిషన్ పట్టాలు మంజూరి చేయాలని ప్రభుత్వాన్ని తెలంగాణ వేవసాయకార్మిక సంఘం ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తుంది ఒకవేళ ప్రభుత్వం కూడా అలసత్వం వహిస్తే మా పోరాటాలకు పదును పెడతామని హెచ్చరించారు ఇంకా ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు %ఎం% యూసుఫ్. పాండు ముంగి రమేష్ శంకరప్ప. వెంకట్ బాలరాజు శంకరప్ప పోచయ్య మహబూబ్అలీ దుర్గయ్య పూలమ్మ లక్ష్మి రహిమా బేగం బిపాషా ముస్తఫా



## అక్లాయి తండాలోతీజ్ పండుగ

### గోర్ సేన సంగారెడ్డి జిల్లా ప్రెసిడెంట్, బోనత్ రాజ్ నాయక్

**ఫోకస్ న్యూస్ ( నారాయణఖేడ్ ) ఆగస్టు : 5**

సంగారెడ్డి జిల్లా, నారాయణఖేడ్ మండలము,అక్లయి తాండాలో తీజ్ పండుగను తేదీ 06-08-2004(మంగళవారం )నుంచి 15-08-2024(గురువారం )వరకు పండుగను జరుపుకుంటున్నట్లు గోర్ సేనా సంగారెడ్డి జిల్లా ప్రెసిడెంట్, బానోత్ రాజు నాయెక్ తెలిపారు .వేల సంవత్సరాలుగా వస్తున్నగోర్ బంజారాల ఆచారం లో భాగంగా తీజ్ పండుగను శ్రావణ మాసం లో మంగళవారం మొదలు అయి గురువారం ముగుస్తుంది. మొత్తం పది రోజుల పండుగ.

**తీజ్ పండుగను ఎందుకు జరుపుకుంటారు:-**

భారత దేశం వివిధ సంస్కృతీ సంప్రదాయాలకు నిలయం. ఈ దేశంలో గోర్ బంజారాలు దేశ వ్యాప్తంగా తమ ప్రత్యేక భాషను, ప్రత్యేక సంస్కృతీ, వేషధారణ, సాంప్రదాయాలు ఆచారాలు కలిగిన అతి పెద్ద సమాజము. గోర్ బంజారా ప్రజలు ప్రకృతిని ఆరాధించే సమాజము. గొదుమ మొట్టమొదటి తిండి గింజ అని ఒక గింజతొ వందల గింజలు మొదటగా కనుగొనిన అమ్మాయి అని అందుకే అమ్మాయిలు గుర్తుగా చేసె కార్యక్రమే తీజ్ సన్ తేవార్ అని పాటల రూపంలో ఆటల రూపంలో చెబుతు చేస్తు వస్తున్నారు. అదేవిధంగా పాడీ పంటలు సమృద్ధిగా పండాలని కోరుతూ నిర్వహించే పండుగె తీజ్ పండుగ.

## సిర్గాపూర్ లో స్వేచ్ఛ దనం పచ్చదనం కర్యక్రమం

**(ఫోకస్ న్యూస్ ప్రతినిధి) సిర్గాపూర్. అగస్ట్.05**





సంగారెడ్డి జిల్లా సిర్గాపూర్ మండల కేంద్రంలో స్పెషల్ ఆఫీసర్స్ తుల్జారం నాయక్ గారి ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీలో స్వేచ్ఛ దనంపచ్చదనం కర్యక్రమంను 5తేదీ నుంచి9తేదీ వరకుప్రత్యేక ఆధికారి బక్కయ్య గ్రామ పంచాయతీ కర్యదర్శి సుజాత అంగన్వాడీ వారు గ్రామ ప్రజలకు ఈవర్షకాలంలో మన పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవలని సూచించారు ప్లాస్టిక్ నిషేధంపై అవహగనం కల్పించారు.ఎంపిడిఓ మల్సూర్ నాయక్ .అడవిఅధికారులు మాజీ సర్పంచ్ శంకరయ్య,మాజీ ఎంపీటీసీ పీరయ్య, ఆర్ అండ్ అంగన్వాడి టీచర్స్ ఆశ వర్కర్స్ అలాగే వెటర్నరీ డాక్టర్ జెస్సి,గ్రామ పారిశుద్ధ కార్మికులు పాల్గొన్నారు.

# జె.ఈ వ్యాక్సినేషన్ వలన మన పిల్లలను రక్షించుకుందాం



## జంపన్న ప్రతాప్ ఆధ్వర్యంలో తిరుమల తిరుపతి వేదంత వర్ధిని కళాశాలలో వ్యాక్సినేషన్

**ఫోకస్ న్యూస్ సికింద్రాబాద్ కంటోన్మెంట్ ఆగస్ట్ 05:**

9 నెలల నుంచి 15 ఏళ్ల లోపు పిల్లలకు మలేరియా, డెంగ్యూ వ్యాధులకు గురి కాకుండా, తల్లిదండ్రులు జాగ్రత్తగా ఉండాలని, కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు జంపన ప్రతాప్ తెలిపారు. సోమవారం నాడు బోయిన్ పల్లి శ్రీ తిరుమల తిరుపతి వేదంత వర్ధిని కళాశాలలో జంపన్న ప్రతాప్ శిష్యుడు పవన్ ఆధ్వర్యంలో జై వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ బి. సురేందర్ నాయక్ మాట్లాడుతూ... 9 నెలల నుండి 15 సంవత్సరాల పిల్లలకు జే.ఈ వ్యాక్సినేషన్ వేసుకోవాలని తెలిపారు. జె.ఈ వ్యాక్సినేషన్ వలన పిల్లలకు ఎలాంటి సైడ్ ఎఫెక్ట్స్ ఉండవని, బ్రెయిన్ ఫీవర్ రాకుండా ఈ వ్యాక్సినేషన్ మంచిగా పని చేస్తుందని చెప్పారు. జంపన్న ప్రతాప్ సహకారంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని చెప్పారు. ప్రతి ఒక్కరూ తమ బిడ్డలను దోమల నుండి రక్షించుకోవడం కోసం ఈ వ్యాక్సినేషన్ వేయించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో హెడ్మాస్టర్ కిషన్, వార్డెన్ డాక్టర్ ఎల్.వి సుబ్రహ్మణ్యేశ్వర శర్మ, లక్ష్మణ్, సత్యనారాయణ, కైలాష్, పవన్, తదితరులు పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారం కోసం బస్తి బాట

### తన దృష్టికి వచ్చిన ప్రతి సమస్యను పరిష్కరిస్తా: బోర్డు ఉపాధ్యక్షుడు రామకృష్ణ

**ఫోకస్ న్యూస్, సికింద్రాబాద్ కంటోన్మెంట్ ఆగస్ట్ 05:**



సికింద్రాబాద్ కంటోన్మెంట్ నియోజకవర్గ పరిధిలోని ఏ సమస్యలు ఉన్న పరిష్కరిస్తామని, బోర్డు వైస్ ప్రెసిడెంట్, సివిలియన్ నామినేటెడ్ మెంబర్ జె. రామకృష్ణ తెలిపారు. సోమవారం నాడు ఓల్డ్ మడ్ ఫోర్ట్ ప్రాంతంలో బిజెపి నాయకులతో కలిసి రామకృష్ణ బస్తీ బాట ద్వారా ప్రజల సమస్యలను తెలుసుకున్నారు.ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ... తమ దృష్టికి వచ్చిన ప్రతీ సమస్యను పరిష్కరిస్తానని రామకృష్ణ ప్రజలకు హామి ఇచ్చారు. ఇక్కడి సమస్యలను స్థానికులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు బి.ఎన్ శ్రీనివాస్, అరుణ్, రాజు, మల్లేష్, శంకర్, బిజెపి నాయకులు కార్యకర్తలు, కాలనీ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.